క్లుప్తంగా

టీచర్లకు ఘన వీడ్కోలు

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని కల్లివెట్టు జెడ్పీ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ బదిలీ అయిన ఉపాధ్యాయులకు బుధవారం ప్రధానోపాధ్యాయురాలు వాణి అధ్యక్షతన ఘనంగా వీడ్కోలు పలికారు. రూపేష్‌కుమార్, నాదెండ్ల మురళీ, ఒబ్బు ప్రసాద్, వేణుగోపాల్, దేవేంద్ర అంకిత భావంతో పనిచేశారని కొనియాడారు. అనంతరం జ్ఞాపిక అందజేసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యువశ్రీమురళీ, సురేష్‌బాబు, లక్ష్మయ్య, జగన్నాథం, దాసు, మాధవీలత, సుజన, మురళీప్రసాద్, దీపిక తదితరులు పాల్గొన్నారు.

యథేచ్ఛగా పర్మిట్ రూము నిర్వహణ



ఫైవ్‌స్టార్ మద్యం దుకాణం వద్ద ఏర్పాటు చేసిన పర్మిట్ రూము

నాగలాపురం: మండలంలో మద్యం షాపుల వద్ద అనధికారికంగా పర్మిట్ రూములను ఏర్పాటు చేసి మద్యం తాగిస్తున్నా ఎక్సైజు శాఖ అధికారులు పట్టించుకోకపోవడంపై పలు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మండల కేంద్రమైన నాగలాపురంలో మూడు మద్యం షాపులు ఉన్నాయి. అందులో కల్లుగీత కార్మికులకు మంజూరైన మద్యం దుకాణాన్ని టీడీపీ మండల అధ్యక్షుడు నిర్వహిస్తున్నారు. దుకాణం వద్ద పర్మిట్ రూమును ఏర్పాటుచేసి మద్యం తాగిస్తున్నారు. ఈ విషయం తెలిసినా ఎక్సైజ్ శాఖ అధికారులు అటు వైపు కన్నెత్తి చూడకపోవడం విమర్శలకు దారి తీస్తుంది. ఇక్కడ ఉదయం 6 గంటల నుంచి మద్యం విక్రయాలు సాగిస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి.

ముక్కంటి హుండీ లెక్కింపు రేపు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయ హుండీ ఆదాయాన్ని శుక్రవారం లెక్కించనున్నట్లు ఈఓ బాపిరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ప్రధాన హుండీలతో పాటు పరివార దేవతల వద్ద ఉన్న హుండీల్లో భక్తులు సమర్పించిన కానుకలను కొట్టుమండపం వద్ద ఉదయం 7 గంటల నుంచి లెక్కించనున్నట్లు తెలిపారు. అధికారులు, ఉద్యోగులు తప్పక హాజరు కావాలన్నారు.

ఉన్నం హరినాథ్‌కు కోగిల పరామర్శ

తొట్టంబేడు: మండలంలోని పొయ్యి గ్రామంలో కేబుల్ ఆపరేటర్ ఉన్నం హరినాథ్‌నాయుడు సతీమణి సామ్రాజ్యం అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షులు కోగిల సుబ్రహ్మణ్యం అక్కడికి చేరుకుని మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఘనంగా వికసిత్ భారత్ సంకల్ప సభ



మొక్క నాటుతున్న చంద్రప్ప

వరదయ్యపాళెం: బీజేపీతోనే అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షుడు చంద్రప్ప తెలిపారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చి 11 ఏళ్ల పూర్తయిన సందర్భంగా వరదయ్యపాళెంలో బుధవారం ఆ పార్టీ మండల అధ్యక్షుడు దిలీప్ రాయల్ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్ప సభ నిర్వహించారు. చంద్రప్ప మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో నాయకులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. అనంతరం సుపరిపాలనకు గుర్తుగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కేబీ గురుదేవ్, టీవీఎంసీ మెంబర్ గుత్తి త్యాగరాజు, నాయకులు సూర్యనారాయణ, అయ్యప్ప, బాబురెడ్డి, పురుషోత్తమ్ తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా చెన్నై రోడ్డులో ఉన్న ద్రౌపదీ సమేత ధర్మరాజస్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్లను శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి బుధవారం ఆవిష్కరించారు. ఆయనకు ఈఓ బాపిరెడ్డి దక్షిణ గోపురం వద్ద స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో బ్రహ్మోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ వేడుకలను పురస్కరించుకుని ధర్మరాజస్వామి ఆలయ ప్రాంగణాన్ని శుభ్రం చేశారు. అగ్నిగుండం సిద్ధం చేస్తున్నారు.

27న ధ్వజారోహణం

ద్రౌపదీ సమేత ధర్మరాజస్వామి బ్రహ్మోత్సవాలు 27వ తేదీ శుక్రవారం ధ్వజారోహణంతో ప్రారంభం కానున్నాయని ఈఓ బాపిరెడ్డి తెలిపారు. 28వ తేదీన పాండవ విద్యాభ్యాసం, 29న బకాసుర వధ, జూలై 1న ద్రౌపదీ కల్యాణం, 4న అర్జున తపస్సు కార్యక్రమాలు జరుగుతాయన్నారు. అలాగే 6వ తేదీ దుర్యోధన, దుశ్శాసన వధ, అగ్నిగుండ ప్రవేశం, 7న వసంతోత్సవం, ధ్వజావరోహణం, 9న పార్వేట ఉత్సవంతో ఉత్సవాలు ముగుస్తాయన్నారు.

చెరువులు కాదు.. రోడ్లు

మడుగులను తలపిస్తున్న నాగలాపురం-చిన్న పాండూరు ప్రధాన రహదారి



చెరువులా మారిన పెద్ద పాండూరు రోడ్డు



సత్యవేడు మండలంలో అధ్వానంగా ఉన్న మాదనపాళెం పంచాయతీరాజ్ రోడ్డు



- అధ్వానంగా ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ రోడ్లు
- చిన్నపాటి వర్షానికే బురదమయం
- అవస్థలు పడుతున్న ప్రజలు

వరదయ్యపాళెం: అధికారంలోకి వచ్చిన వెంటనే రోడ్లన్నీ బాగు చేస్తామని కూటమి నేతలు ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినా హామీల గురించి పట్టించుకోలేదు. సత్యవేడు నియోజకవర్గంలోని వరదయ్యపాళెం, బీఎన్‌కండ్రిగ, కేవీబీపురం, నారాయణవనం, పిచ్చాటూరు, నాగలాపురం, సత్యవేడు మండలాల్లో పలురోడ్లలో గుంతలు పడి చిన్నపాటి వర్షానికే పెద్ద ఎత్తున నీరు నిలిచి చెరువులను తలపిస్తున్నాయి. రెండు రోజులుగా పడుతున్న వర్షాలకు రోడ్లు బురదయంగా తయారయ్యాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు, పాలకులు స్పందించి రోడ్లలో గుంతలను పూడ్చాలని స్థానికులు కోరుతున్నారు.

అమలు కాని పల్లె పండుగ

ఈ ఏడాది సంక్రాంతికల్లా రోడ్లన్నింటినీ బాగు చేస్తామని కూటమి నేతలు ఊకదంపుడు ఉపన్యాసాలు చేశారు. అందుకు పల్లె పండుగ పేరుతో సంక్రాంతికి రెండు వారాల ముందు రోడ్ల అభివృద్ధి పేరుతో భూమి పూజలు చేశారు. ఆచరణలో విఫలమయ్యారు.



సత్యవేడు-వరదయ్యపాళెం రోడ్డు దుస్థితి






అధ్వానంగా నాగలాపురం-టీపీకోట రోడ్డు, వరదయ్యపాళెం మండలంలో బురదమయంగా ఉన్న సంతవేలూరు వీధులు, అధ్వానంగా ఉన్న కోవూరుపాడు పంచాయతీరాజ్ రోడ్డు, వరదయ్యపాళెం మండలంలో కంకర తేలిన అరుదూరు రోడ్డు

గంగమ్మకు మాజీ ఎమ్మెల్యే సారె



గంగమ్మతల్లిని దర్శించుకుంటున్న మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి తదితరులు

శ్రీకాళహస్తి: పట్టణంలోని పానగల్ గంగమ్మ జాతర సందర్భంగా శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం పాలకమండలి మాజీ అధ్యక్షుడు అంజూరు తారక శ్రీనివాసులు సారె సమర్పించారు. అనంతరం గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు వారికి తీర్థప్రసాదాలు అందజేశారు. అర్చకులు మాజీ ఎమ్మెల్యేకు ఆశీర్వచనం పలికారు. ఈ కార్యక్రమంలో బుజ్జి మేస్త్రి, మాజీ కౌన్సిలర్ ఆర్కాడ్ ముత్తు రెడ్డి, మాజీ వ్యవసాయ కమిటీ చైర్మన్ మధు రెడ్డి(దాస్), కొత్తపాటి శ్రీనివాసులు రెడ్డి, మాజీ కౌన్సిలర్ ఉత్తరాజి శరవణ కుమార్, కంఠా ఉదయ్ కుమార్, బుల్లెట్ జయశ్యామ్ రాయల్, వైఎస్సార్ సీపీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు పఠాన్ ఫరీద్, పులి రామచంద్ర, కోళ్లూరు హరినాయుడు, ఆర్కాడ్ హేమంత్, సాయి, ఆర్కాడ్ కార్తీక్, మహేష్, చింటూ సాయి, గోపి, ప్రసాద్ మేస్త్రి, లీల, జనార్దన్, ఫజల్, పీఎం చంద్ర, అస్లాం, జీవీకే రెడ్డి, జయకృష్ణారెడ్డి, సుధాకర్ రెడ్డి, నారాయణ, అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

శ్రీకాళహస్తి: పట్టణంలోని 27వ వార్డుకు చెందిన చిన్నబ్బ తల్లి నాగినేటి జ్ఞానమ్మ ఇటీవల మరణించారు. బుధవారం ఆమె కర్మక్రియలు జరిగాయి. ఈ కర్మక్రియలకు మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి హాజరై ఆమె చిత్రపటం వద్ద నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వరాలయ మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఉత్తరాజి శరవణకుమార్, కంఠా ఉదయ్, బుల్లెట్ జయశ్యామ్, పఠాన్‌ఫరీద్, హరినాయుడు, గోపి, జీవకేరెడ్డి,ముత్యాల వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

పేదలకు విద్యను దూరం చేస్తున్న ప్రభుత్వం



ఎంఈఓ లక్ష్మీపతికి వినతిపత్రం అందజేస్తున్న గిరి, పార్టీ శ్రేణులు

- వైఎస్సార్ సీపీ విద్యార్థి నాయకుడు గిరి

కేవీబీపురం: ప్రైమరీ పాఠశాలలను మోడల్ స్కూళ్లలో విలీనం చేస్తూ ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నంబర్ 117తో పేద పిల్లలు విద్యకు దూరం అవుతున్నారని వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం నాయకుడు రాయదుర్గం గిరి ఆరోపించారు. ఆయన బుధవారం పాఠశాల విలీనాన్ని రద్దు చేయాలని కోరుతూ ఎంఈవోకు వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా వ్యవస్థను భ్రష్టుపట్టింస్తోందని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో వేలాది మంది దళిత, గిరిజన బిడ్డలు విద్యకు దూరమవుతున్నట్టు వివరించారు. తక్షణమే 117 జీవోను రద్దు చేసి పాఠశాలలను కొనసాగించాలని కోరారు. లేనిపక్షంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి ఆమరణ నిరాహార దీక్షకు దిగుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షుడు గిరిబాబు, ఎంపీటీసీ అయ్యప్పరెడ్డి, యువ నాయకులు భాగ్యరాజ్, హరి, ఉస్మాన్, చక్రపాణి, త్యాగరాజులు, సంతోష్, రేవంత్, ఎస్ఎల్‌పురం ధన తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు పసుపుదారాల పంపిణీ



పసుపు దారాలు పంపిణీ చేస్తున్న శ్రీవాణిరెడ్డి

శ్రీకాళహస్తి: పానగల్‌లో గంగ జాతరను పురస్కరించుకుని శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి సతీమణి శ్రీవాణిరెడ్డి బుధవారం గంగమ్మను దర్శించుకున్నారు. మహిళా భక్తులకు పసుపు, కుంకుమ బొందుదారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బుజ్జి మేస్త్రీ, మాజీ కౌన్సిలర్ ఆర్కాడు ముత్తు, ఏఎంసీ మాజీ చైర్మన్ మధురెడ్డి, ఆర్కాడ్ హేమంత్, కార్తీక్, హేమాద్రి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల విలీనంపై తల్లిదండ్రుల నిరసన




తుంబూరు యూపీ స్కూల్ వద్ద ధర్నా చేస్తున్న తల్లిదండ్రులు, విద్యార్థులు, జీఎన్ కండ్రిగ దళితవాడ స్కూల్ వద్ద ధర్న చేస్తున్న విద్యార్థులు

నారాయణవనం: కూటమి ప్రభుత్వం కార్పొరేట్ పాఠశాలలకు మేలు చేసేలా ప్రాథమిక పాఠశాల విలీనం చేస్తోందని తల్లిదండ్రులు ఆరోపించారు. వారు బుధవారం తుంబూరు యూపీ పాఠశాల వద్ద బుధవారం ధర్నా చేశారు. తమ పిల్లలను ఇంటికి తీసుకెళ్లారు. అదేవిధంగా జీఎన్ కండ్రిగ దళితవాడ పాఠశాల ఆవరణలో రెండో రోజు పిల్లలు నిరసన తెలిపారు. పలువురు పిల్లల తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ గ్రామాల్లోని పాఠశాలలను ఇతర గ్రామాల్లోని పాఠశాలల్లో విలీనం చేయడం వల్ల పిల్లలు అంతదూరం నడిచి ఎలా వెళతారని ప్రశ్నించారు. పాఠశాలలను యథావిధిగా కొనసాగించాలని విద్యాశాఖ మంత్రి లోకేష్‌కు, కలెక్టర్‌కు విన్నవించుకున్నా ఫలితం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తుంబూరు యూపీ పాఠశాలలో 13 మంది విద్యార్థులు మాత్రమే ఉన్నారని తెలిపారు. దళితవాడ ప్రాథమిక పాఠశాలలో 3 నుంచి 5 వరకు చదువుతున్న 36 మంది పిల్లలను యూపీ స్కూల్‌లో విలీనం చేశారని తెలిపారు. 36 మంది పిల్లలు వున్న స్కూల్‌ను ఫౌండేషన్ స్కూల్‌గా డీగ్రేడ్ చేయడం అన్యాయమని వాపోయారు. పిల్లలను రెండు కిలోమీటర్ల దూరంలో యూపీ స్కూల్‌కి పంపలేమని తెగేసి చెప్పి తమ పిల్లలను తమతో తీసుకొచ్చి, దళితవాడ స్కూల్‌కి పంపారు. జీఎస్ కండ్రిగ దళితవాడలోని పిల్లలను విలీనంలో భాగంగా గ్రామంలోని యూపీ స్కూల్‌కి పంపడంపై రెండో రోజు బుధవారం పిల్లలు పాఠశాల ఆవరణలో ధర్నా చేపట్టారు.

విలీనం పేరిట పాఠశాలలను మార్చొద్దు

నాగలాపురం: కూటమి ప్రభుత్వం సంస్కరణల పేరుతో విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తోందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దూరంగా ఉన్న స్కూళ్లకు పిల్లలను పంపించేది లేదని స్పష్టం చేశారు. పిచ్చాటూరు మండలంలోని అడవికండ్రిగ ప్రజలు బుధవారం తమ పిల్లలతో కలిసి ప్రాథమిక పాఠశాల వద్ద ఆందోళన చేపట్టారు. అనంతరం పిచ్చాటూరులోని ఎమ్మార్సీకి చేరుకుని ఎంఈవో హేమమాలినిని చుట్టుముట్టారు. అడవికండ్రిగలో పాఠశాలను యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఊరికి దూరంగా వున్న పాఠశాలకు తమ పిల్లలను పంపలేమన్నారు. ఎన్నో ఏళ్లుగా తమ గ్రామంలో ఉన్న పాఠశాలను రద్దు చేయడం ఏమిటని నిలదీశారు. ఉన్నచోటే పాఠశాలలను కొనసాగించాలని కోరారు.



పిచ్చాటూరు ఎంఈఓ హేమమాలినిని చుట్టుముట్టిన విద్యార్థుల తల్లిదండ్రులు

రక్తదానం ప్రాణదానంతో సమానం




రక్తదానం చేస్తున్న పరిశ్రమ ఉద్యోగులు, సర్టిఫికెట్లు అందుకున్న రక్తదానం చేసిన పరిశ్రమ ఉద్యోగులు

శ్రీసిటీ (వరదయ్యపాళెం): రక్తదానం ప్రాణదానంతో సమానమని, ఆపద సమయంలో వున్న వారికి శ్రీరామరక్షగా మారుతుందని హావెల్స్ లాయిడ్ ఏసీల తయారీ పరిశ్రమ ప్లాంట్ హెడ్ గిరీష్‌చంద్ర తెలిపారు. ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా బుధవారం శ్రీసిటీలోని హావెల్స్ లాయిడ్ ఏసీ పరిశ్రమలో ఉద్యోగులు, కార్మికులు 128 మంది రక్తదానం చేశారు. పరిశ్రమ యాజమాన్యం సర్టిఫికెట్లు అందజేసింది. కార్యక్రమంలో హెచ్‌ఆర్ హెడ్ లారెన్స్ ఆరోగ్యరాజ్, ప్రొడక్షన్ హెడ్ అస్విందర్ రైనా, కమర్షియల్ హెడ్ ప్రవీణ్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

డ్రమ్ సీడర్‌తో వరినాట్లపై రైతులకు అవగాహన



పల్లమాలలో డ్రమ్ సీడర్ వరినాట్లపై అవగాహన కల్పిస్తున్న ఏఓ

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని పార్లపల్లి, పల్లమాల గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఏఓ షణ్ముగం రైతులకు డ్రమ్ సీడర్‌తో వరి నాట్లు వేయడంపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ డ్రమ్ సీడర్‌తో వరినాట్లు వేయడం వల్ల సాగు ఖర్చు తగ్గుతుందని తెలిపారు. దిగుబడి పెరుగుతుందన్నారు. కలుపు నివారణపై సలహాలు, సూచనలు ఇచ్చారు. అలాగే అన్నదాత సుఖీభవకు రైతులు ఈకేవైసీ చేయించుకోవాలని తెలిపారు.

తోతాపురి మామిడి కాయలు కొనుగోలు

మండలంలోని గాజులపెళ్లూరు గ్రామంలోని రసా జ్యూస్ ఫ్యాక్టరీలో తోతాపురి రకం మామిడి కాయలను కొనుగోలు చేస్తున్నట్టు ఉద్యానశాఖ అధికారి శారద తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రూ.12 వేలకు కొనుగోలు చేస్తున్నట్టు, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కీళ్ల నొప్పులపై అవగాహన సదస్సు



పరీక్షిస్తున్న వైద్యులు

శ్రీకాళహస్తి: విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక పెన్షనర్ల భవనంలో బుధవారం కీళ్ల నొప్పులు, మోకాళ్ల అరుగుదలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో తిరుపతి శ్రీచక్ర హాస్పిటల్ డాక్టర్ మోకాలు మార్పిడి స్పెషలిస్ట్ రాజేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మోకాళ్ల నొప్పులు రావడానికి ప్రధాన కారణం మెట్లు ఎక్కడం దిగడం, ఇండియన్ బేసిన్ వాడకం, గొంతు కూర్చోవడం అన్నారు. తర్వాత మోకాళ్లనొప్పులున్న వారిని పరీక్ష చేసి, కొందరికి మందులు రాసిచ్చారు. ఆపరేషన్‌కు అర్హులైన వారికి ఈహెచ్ఎస్ సదుపాయం ఉందన్నారు. సంఘం అధ్యక్షుడు బి.వెంకయ్య అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో భక్తవత్సలయ్య, ప్రసాద్, సత్యనారాయణరావు, మునిసుబ్బారెడ్డి, సుబ్రమణ్యం రెడ్డి, షణ్ముగం, సుబ్బారావు, జహీర్ జమ్మద్, దుర్గాప్రసాద్, పయణి, గుర్నాథం, వెంకట్రామానాయుడు, ఎల్లప్ప, చలపతి, నాగరాజ, సుగుణ, జయంతి తదితరులు ఏర్పాట్లు చేశారు.